క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న కమిషనర్, నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని 30వ వార్డులో ప్రత్యేక నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను కమిషనర్ సమ్మయ్య మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వార్డు కాంగ్రెస్, బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్ర కుమార్, కేసరి మధుకర్ రావు, కాంట్రాక్టర్ సంతోష్, తదితరులున్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. బుధవారం పట్టణ శివారులోని గణేశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ జరీనా చిన్నారుల సంరక్షణ, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో సుగుణ, డాక్టర్ మధుకర్, సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ కొలిపాక అంజలి తదితరులున్నారు.

కానిస్టేబుళ్లకు సన్మానం



సన్మానిస్తున్న ఎస్సై తాండ్ర నరేశ్, సిబ్బంది

గన్నేరువరం: గన్నేరువరం కానిస్టేబుళ్లు నగేష్, మిత్య హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొంది మెదక్, కామారెడ్డి జిల్లాలకు బదిలీపై వెళ్తుండగా ఎస్సై తాండ్ర నరేశ్ బుధవారం పోలీస్‌స్టేషన్‌లో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్సై రాధాకిషన్, హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన ధర తగ్గించాలి

ఇల్లందకుంట: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధర పెంచడంతో పేదలపై భారం పడుతోందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలపై రూ. వందల కోట్ల భారం పడుతోందని పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

హుజూరాబాద్ ఏసీపీని కలిసిన ఆలయ కమిటీ చైర్మన్



స్వామివారి చిత్రపటం ఇస్తున్న రామారావు

ఇల్లందకుంట: హుజూరాబాద్ ఏసీపీ సీహెచ్. శ్రీనివాస్‌జీని పట్టణంలోని ఆయన కార్యాలయంలో బుధవారం ఇల్లందకుంట శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సన్మానించి, స్వామివారి చిత్రపటం బహూకరించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారని, అహర్నిశలు కష్టపడిన పోలీసులకు ఆలయ పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పరమేష్, కిరణ్, కాంగ్రెస్ నాయకుడు ఎండీ.సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి మురళితోపాటు ఆయన భార్య గతంలో మృతిచెందగా ఆ కుటుంబానికి చిన్ననాటి మిత్రులు బుధవారం రూ.18,500 అందించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ప్రస్తుతం తాత, నానమ్మ సంరక్షణలో ఉన్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఆర్థిక సాయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బస్సులొచ్చేదాక ఎండలో నిల్చోవాల్సిందే..



మానకొండూర్: ఏప్రిల్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం పది గంటలకే భానుడు తన ప్రతాపం చూపిస్తుండటంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి. వివిధ పనుల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో పట్టణాలకు వెళ్లాల్సి వస్తే గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సివస్తోంది. నేషనల్‌హైవే పనుల్లో భాగంగా శంషాబాద్, ఖాదర్‌గూడెం, చెంజర్ల, గట్టుదుద్దెనపల్లి, ఈదులగట్టెపల్లి స్టేజీల వద్ద బస్టాండ్‌లను తొలగించారు. హైవే పనులు పూర్తికాలేదు, బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టడంలేదు. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రజలు ఎండలో నిల్చొని వాహనాల కోసం ఎదురుచూస్తున్నారు. ఎండవేడి తాళలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి బస్‌షెల్టర్లు నిర్మించాలని కోరుతున్నారు.

ప్రాణాలు పోతున్నా లెక్కచేయరా..



శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో రైతులు ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరబోస్తున్నారు. గతంలో మెట్‌పల్లిలో రోడ్డుపై ధాన్యం కుప్పలు పోయడంతో వీఆర్వో మృతి, పాలవ్యాన్ బోల్తాపడిన విషయాలు తెలిసినవే. ఆముదాలపల్లి పెట్రోల్‌బంక్, కల్వల గ్రామశివారులో ధాన్యం కుప్పలు రోడ్డుపై పోయడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు ప్రాణాలు విడిచారు. మెట్‌పల్లి–ఆముదాలపల్లి గ్రామాల్లో రోడ్డుపై ధాన్యం కుప్పలుగా పోస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై ధాన్యం కుప్పలు పోయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

దాహార్తి తీరినట్లే

సాక్షి స్పందన



శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో తాగునీరు ఏర్పాటు చేశారు. వారం రోజుల కిందట చలివేంద్రం ఏర్పాటు చేసి అందులో నీటివసతి కల్పించకపోవడంతో ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాక్షిలో బుధవారం 'ఏర్పాటు ఘనం...నిర్వహణ అధ్వానం' అనే కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది రంజన్లలో నీరు పోయడంతో ప్రయాణికులు దాహార్తి తీర్చుకున్నారు.

అమెరికాలో పరిశోధనకు జ్యోతిష్మతి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అమెరికాలో నిర్వహించే పరిశోధనకు ఎంపికవ్వడం జిల్లాకే గర్వకారణమని జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. స్వాప్ ఇండియా ఇన్ అసోసియేషన్ టాస్క్ అండ్ ఎడ్యునేట్ ఫౌండేషన్ ద్వారా స్థాపించబడిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, స్వాప్ ఇండియా కోడ్ ఉన్నతిలో భాగంగా ఇంజినీరింగ్ కళాశాల తృతీయ, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సాంకేతికతపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల ప్రాజెక్ట్ కోడ్ ఉన్నతి మారథాన్ హైదరాబాద్‌లో జరిగింది. ఇందులో 450 జట్లు పాల్గొనగా 25 జట్లను ఎంపిక చేశారు. ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, ఫోర్ట్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో టాస్క్ టీం ద్వారా ఐఎస్ఎఫ్ ఫౌండర్ జేపీ చౌదరి పది జట్లను ఎంపిక చేశారు. ఇందులో నాలుగు జట్లను ఫైనల్ చేశారు. వీటిలో జ్యోతిష్మతి విద్యార్థుల జట్టు కూడా ఉంది. భారతదేశ వ్యవసాయ పద్ధతులు, పంట వ్యాధులను గుర్తించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రాజెక్ట్ ఆల్ క్రాప్‌కేర్ అనే ఏఐ ఆధారిత పరిష్కారాన్ని విద్యార్థులు అజిత్, అక్షిత్, రమేశ్(ఫైనల్ ఇయర్) విద్యార్థులు రూపొందించారని, కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చారని, పరిశోధనలో పాల్గొనేందుకు పిలుపు రావడం సంతోషంగా ఉందని సాగర్‌రావు అభినందించారు. దేశ వ్యవసాయ పద్ధతులు, గిట్టుబాటు ధర తదితర అంశాలు ప్రదర్శించడం వారి భవిష్యత్‌కు బంగారు బా టలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్ సాయి, ప్రిన్సిపల్ డాక్టర్ అనిల్ కుమార్, డీన్ డాక్టర్ పీకే వైశాలి, సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ జగదీశన్ ఉన్నారు.

సన్నబియ్యం పథకంతో పేదలు సంతోషం



సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు: బీఆర్ఎస్ నియంతృత్వ పాలన చేస్తే కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని దేశరాజ్‌పల్లిలో బుధవారం కడపల లచ్చయ్య ఇంటిలో సహపంక్తి భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంతో పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రధాని మోదీ పుట్టిన గుజరాత్‌లో కూడా సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, డీఎస్‌వో నర్సింగరావు, తహసీల్దార్ వెంకటలక్ష్మీ, ఎంపీఈవో రాజేశ్వరీ, ఆర్ఐ రజాక్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు హరీష్, నాయకులు కోల రమేష్, ఎల్కపల్లి లచ్చయ్య, ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి, తిర్మల్‌రావు, శేఖర్‌రెడ్డి, కిషన్ పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

గంగాధర: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ఉప్పరమల్యాల గ్రామంలో నిర్వహించిన పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలతో పాటు బోనం ఎత్తుకున్నారు. కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, వెలిచాల తిరుమల్‌రావు, వేముల భాస్కర్,పురమల్ల మనోహర్, ముద్దం జమున, నగేష్,శ్రీధర్‌గౌడ్, మహేశ్,కర్ర బాపురెడ్డి, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి,వేముల అంజి, దోమకొండ మధు, పెంచాల చందు, శంకర్ పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న అర్చకుడు నాగసాయిశర్మ

గన్నేరువరం: మండలంలోని మైలారం శ్రీమల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయాల నిర్మాణం, శ్రీగిరి ప్రదక్షిణకు ఆలయ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయిశర్మ తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో మాట్లాడారు. 12న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని, అనంతరం యాగశాల, నవగ్రహ దేవత మండపంలో 14న విగ్రహాల ప్రతిష్ఠాపన చేస్తామన్నారు. ఆలయం చుట్టూ పురాతన మార్గాన్ని అభివృద్ధి చేసి శ్రీగిరి ప్రదక్షిణ ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పర్శరాములు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గంగాధర: మండలంలోని వెంకటాయిపల్లిలో సీతరాముల ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి ప్రజలు, దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

గన్నేరువరం: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఏవో కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామశాఖ అధ్యక్షుడి నియామకం

కాంగ్రెస్ పార్టీ గునుకులకొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రవికుమార్‌గౌడ్ నియామకమయ్యారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియమించామని పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు.

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలమైందని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌దే భవిష్యత్ అని నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని మధురానగర్‌లో బుధవారం చొప్పదండి నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఇరవై ఐదేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం సాధించుకున్నామన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవించిందన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆరు మండలాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



కేశవపట్నంలో జెండా ఎగురేస్తున్న నాయకులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, అయాన్, షారుఖ్, సదానందం ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఎగురవేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ విద్యార్థుల హక్కుల కోసం ఎన్ఎస్‌యూఐని స్థాపించారని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల పక్షనా పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, పార్టీ మండల అధ్యక్షుడు పర్శరామ్‌రావు, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి అజ్మత్, నాయకులు శ్రీనివాస్, రాకేష్, వెంకటేశ్, సాయిచరణ్, శ్రీను, అలీ షరీఫ్, శ్రీనాథ్ ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత



బ్యాగులు అందిస్తున్న ఎంఈవో వేణుకుమార్



చొప్పదండి: గుమ్లాపూర్‌లో ఎంఈవో శ్రీనివాస్

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వర్క్ టు స్కూల్ కార్యక్రమంలో భాగంగా బ్యాగులు పంపిణీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు బ్యాగులు అందజేశామని ఎంఈవో శ్రీనివాస్ దీక్షిత్ తెలిపారు. త్వరలో ఇటుక బట్టీల యజమానుల సహకారంతో ఒక్కో విద్యార్థికి స్పోర్ట్ యూనిఫాం కిట్లు అందజేస్తామన్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంలో బోధన చేస్తామన్నారు.

రామడుగు: బాల్యం వృథా కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం సర్వేలు నిర్వహించి వర్క్ సైట్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. మండలంలోని గుడ్డేలుగులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్న వలస కార్మికుల పిల్లలను గుర్తించి బుధవారం వారిని పాఠశాలలో చేర్పించి అవసరమైన ఒడిశా పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్లేట్స్, గ్లాసులు, బ్యాగులు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేశ్, పిన్నింటి తిరుపతిరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఇటుక బట్టీల యజమానులు ప్రవీణ్, అక్బర్‌ఖాన్, వేణు, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● నీటి సమస్య రాకుండా చర్యలు చేట్టాలి

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వేసవి కాలంలో నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయని,అందుకు అనుగుణంగా సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ డీఈ బాలరాజు, ఏఈఈ భార్గవ్ ప్రసాద్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, టీపీవో శ్రీధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

● నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

చొప్పదండి: రానున్న వానాకాలంలో విత్తనాల డీలర్లు నాణ్యమైన విత్తనాలనే అమ్మాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి కోరారు. మండలంలోని విత్తనాలు, పురుగు మందుల డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గుడువు ముగిసిన స్టాక్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎరువులు ఈ పోస్ ద్వారా అమ్మాలని, లైసెన్స్ ఎక్స్‌పైర్ లేకుండా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ గంగాధర్, ఏవో వంశీకృష్ణ పాల్గొన్నారు.

● ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి డి. శ్రీరుతిక్ గణిత ఒలింపియాడ్‌లో బ్రౌంజ్ మెడల్ సాధించాడు. శిక్షణను సద్వినియోగం చేసుకొని గణిత ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరుచడం గర్వకారణమన్నారు. ఈసందర్భంగా హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి పాల్గొన్నారు.

శంకరపట్నం: కరీంనగర్‌లో నిర్వహించిన ఒలింపియాడ్‌లో కేశవపట్నం మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్స్‌పాల్ సరిత తెలిపారు. 8వ తరగతి విద్యార్థి రక్షిత, 9వ తరగతి విద్యార్థి తేజేశ్వర్ ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారని పేర్కొన్నారు.

● ఉద్యోగ నియామకంపై విచారణ

జమ్మికుంట: మున్సిపల్‌లో అర్హత లేకుండా ఫిట్టర్ ఉద్యోగం చేస్తున్నాడనే ఫిర్యాదుతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్డీఎంఏ షాహిద్ మసూద్ బుధవారం కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఎటువంటి అర్హత లేకుండా ఓ వ్యక్తి ఫిట్టర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడని పట్టణానికి చెందిన మరో వ్యక్తి గతంలో హైదరాబాద్ సీడీఎంఏ అధికారికి ఫిర్యాదు చేశారు. ఫిట్టర్ సర్టిఫికెట్లు పరిశీలించి, ఫిర్యాదుదారుల నుంచి ఆధారాలు సేకరించారు. నివేదికను సీడీఎంఏ అధికారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విచారణలో కమిషనర్ ఎండీ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఆర్‌డి మేనేజర్ గుర్రపు శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

● ధాన్యం కొనుగోలు కేంద్రాల నిలిపివేత

రామడుగు: రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వానాకాలంలో నిర్వహించిన 19 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాసంగిలో నిలిపివేస్తున్నట్లు జిల్లా సహకార అధికారికి సంఘం చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు వినతిపత్రం అందజేశారు. గతంలో నిర్వహించిన ఈ కేంద్రాలను ఇప్పుడు నిర్వహించడం లేదని ఆయన వినతిపత్రంలో తెలిపారు.

● ట్రాన్స్‌కో అధికారులతో సమావేశం

శంకరపట్నం: ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగతనంపై మండలంలోని కేశవపట్నంలో బుధవారం ట్రాన్స్‌కో అధికారులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. హుజూరాబాద్‌రూరల్ సీఐ వెంకటి, ఎస్సై రవి, ఏఈ సంపత్‌రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు పాల్గొన్నా రు. అనంతరం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాలు–అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

● మంచినీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం గ్రామంలో బుధవారం మంచినీటి పైప్‌లైన్ లీకేజీకి గ్రామపంచాయతీ సిబ్బంది మరమ్మతు చేశారు. గ్రామంలో మంచినీరు సరాఫరా చేసే పైపులైన్‌కు లీకేజీ ఏర్పడింది. దీంతో జేసీబీతో మరమ్మతు పనులు చేసి తాగునీటి సరఫరా పునఃరుద్దరణ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధి కొత్తపల్లిలోని ఇందిరానగర్ కాలనీతో పాటు మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

గన్నేరువరంలో..

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట, పారువెల్ల, చాకలివానిపల్లె గ్రామాల్లో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అదే విధంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణకు అందరు ఐక్యతతో కృషి చేయాలన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలు

చిగురుమామిడి: భారత రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కుట్ర చేస్తోందని హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని రేకొండ, లంబాడిపల్లె గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాయకులు పాదయాత్ర నిర్వహించారు. రెండు గ్రామాల్లో కార్యకర్తలు పార్టీ జెండాలు, చిత్రపటాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రజల మధ్య గొడవలు సృష్టించేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

సైదాపూర్: మండలంలోని రాయికల్‌లో చేరాల లింగయ్య(78) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు.. రాయికల్‌కు చెందిన లింగయ్యకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అదే గ్రామంలో వేరుగా నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఒంటరిగా ఉండడం, అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న లింగయ్యను 108లో హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. పెద్ద కుమారుడు చేరాల మొగిలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

సైదాపూర్: మండలంలోని ఘనపూర్‌లో బుధవారం శతాధిక వృద్ధురాలు తిప్పారపు మల్లమ్మ (110) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లమక్కు నలుగురు కుమారులు, భర్తతో పాటు ఇద్దరు కుమారాలు చనిపోయారు. మృతురాలికి కొడుకులు, కోడళ్లు, మనవళ్లతో కలిపి దాదాపు 30 మంది ఉన్నారు. చనిపోయేవరకు మల్లమ్మ ఆరోగ్యం ఉందని గ్రామస్తులు చర్చించుకున్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



జమ్మికుంట: మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె కృష్ణ

హుజూరాబాద్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రియాశీల సభ్యుల సమావేశంలో మాట్లాడారు. వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలతో ఎంతో మంది లబ్ధి పొందుతున్నారని, మరోవైపు దేశభద్రత, రక్షణ విషయంలో రాజీ లేకుండా శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. దేశం, సమాజం కోసం నిర్విరామంగా పనిచేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు.

జమ్మికుంట: పట్టణంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె కృష్ణ హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. బూత్ స్థాయిలో అధ్యక్షుడు. కార్యకర్తలు జెండా ఎగురవేయాలన్నారు. బీజేపీ దేశానికి చేసిన సేవలను ప్రజలకు వివరించాలన్నారు.

చొప్పదండి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు అన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.

గన్నేరువరం: ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా బీజేపీ అవతరించిందని, నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రియాశీల సభ్యుల సమావేశంలో మాట్లాడారు. కఠోర శ్రమ, పోరాటం, త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, ఎందరో మహానుభావులు విశేష కృషి చేశారన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు.

రామడుగు: బీజేపీ రామడుగు ముఖ్య నాయకుల సమావేశం పార్టీ మండల అధ్యక్షులు మోడీ రవీందర్ అధ్యక్షతననిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు.